# 14

# ఎస్తేరు:

# దేవుడు తన ప్రజలను కాపాడును

**చదువవలసిన అధ్యాయాలు:** 1-10.

**శీర్షిక**

ఎస్తేరు గ్రంథం అందులోని ప్రధాన పాత్ర యొక్క పేరు ధరించింది. "ఎస్తేరు" అనే పేరు "నక్షత్రము" అని అర్థమిచ్చు పారసీకపు పదంనుండి వచ్చినట్టుంది. ఎస్తేరు యొక్క హెబ్రీ పదానికి అర్థం "myrtle."

**పూర్వ చరిత్ర**

చెరనుండి మొదటిసారి, రెండవసారి తిరిగి రావడాల మధ్యలో ఎస్తేరు కథ చరిత్రలో సంభవించింది (ఎజ్రా నెహెమ్యాల పూర్వ చరిత్ర నోట్సులో చూడు). తన ప్రజలు రూపుమాపబడకుండ దేవుడు ఎలా కాపాడాడో యిది తెలుపుతుంది. ఎస్తేరే సాహసం చేయకుండా ఉండియున్నట్టయితే, ఎవరి ద్వారా మెస్సీయా రావలసియుండిందో ఆ జనము లేకుండపోయేవారే. ఎజ్రా, నెహెమ్యాల పనికి ఎస్తేరు, మొర్దెకైలు మార్గం సరళం చేశారు.

Xerxes the Greatకు అహష్వేరోషు (1:1) అనేది మరొక పేరుగా భావించుతారు. అతడు పారసీక దేశాన్ని క్రీ.పూ. 486-465 మధ్య కాలంలో ఏలుబడి చేశాడు. అతని ఏలుబడిలో మూడవ సంవత్సరమందు (1:3నుండి.) అతడు ఏర్పాటు చేసిన గొప్ప విందు గ్రీకులకు విరోధంగా జరిగించబోయే దురదృష్టకరమైన సైనిక దండయాత్రకు సిద్ధపాటుగా కాబోలు. అలాగైతే, అతని ఏలుబడిలో ఆరు, ఏడు సంవత్సరాలలోని సంఘటనలు (2:12, 16) ఆ ఓటమి తరువాత, అహష్వేరోషు ఆదరణ కోరినప్పటివై ఉన్నట్టున్నాయి.

ఎస్తేరు యొక్క కథ షూషను కోటలో (1:2), బబులోనుకు 200 మైళ్ల దూరంలో, పారసీక రాజుల శీతాకాలపు నివాసమందు జరిగాయి. నీసాను మాసము మన మార్చిగాని, లేక ఏప్రిల్‌కు గాని సమానమైయుంటుంది (3:7).

యూదా మత సంబంధమైన క్యాలండర్‌లో పూరీము పండుగ బహు సంతోషముతో కూడినదైయుంటుంది. ఈ మహోత్సవంలో ఎస్తేరు గ్రంథం చదువబడుతుంది. కొన్ని సమాజ మందిరాల్లో పిల్లలకు గిలకలు యివ్వబడతాయి. హామాను అనే పేరు చదువబడునప్పుడు, జనులు హిస్సు బుస్సుమంటారు. ఎస్తేరు, మొర్దెకై పేర్లు

చదువబడునప్పుడు, జనులు కేకలువేసి, శబ్దం చేసేవాటిని గిర గిర తిప్పుతారు.

పాత నిబంధన 12 చరిత్ర రచనల్లో ఎస్తేరు గ్రంథం చివరిది. ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరులోని సంఘటనలు దాఖలు చేయబడిన తరువాత తిరిగి పవిత్రమైన చరిత్ర రచన ప్రారంభించడానికి 400 సంవత్సరాలు పడుతుంది. ఈ పాయింటునుండి, పాత నిబంధన మన పఠనంలో, ధర్మశాస్త్రము, చరిత్ర అనే ఈ 17 పుస్తకాలలో మిగిలిన పాత నిబంధన రచనలన్నీ అమర్చబడతాయి.

ఈ పుస్తకాన్ని ఎవరు వ్రాశారో తెలియదు. అది ఎజ్రాచే వ్రాయబడిందని కొందరు ఆరంభ క్రైస్తవులు తలంచారు. మరికొందరు రచయిత మొర్దెకై అని అన్నారు. బైబిలులోని పుస్తకాల యొక్క ప్రాముఖ్యత మానవ లేఖకుడు ఎవరు అనేదానిమీద కాదు; కాని పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు లేఖకులను ప్రేరేపించాడు అనేదే (2 పేతురు 1:21; 2 తిమోతి 3:16, 17).

**అవుట్‌లైన్**

I. ఎస్తేరు రాణియౌతుంది (1:1- 2:20).

II. హామాను యొక్క పన్నాగం (2:21–3:15).

III. ఎస్తేరు యొక్క ఎదుర్కొనే పన్నాగం (4–7).

IV. మొర్దెకై హెచ్చించబడడం; యూదుల విడుదల (8:1–9:16).

V. పూరీము పండుగ (9:17–32).

VI. మొర్దెకై యొక్క గొప్పతనం (10).

**ఎస్తేరునుండి పాఠాలు**

దేవుని కాపుదలకు సంబంధించి ఎస్తేరు గ్రంథం శ్రేష్ఠమైనవాటిలో ఒకటి. రోమా 8:28ని యిది స్థిరపరచుతోంది: “దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.” ఈ కథలోని సంఘటనలు కీర్తన 37:12, 13ను స్థాపిస్తుంది: “భక్తిహీనులు నీతిమంతులమీద దురాలోచన చేయుదురు వారినిచూచి పండ్లు కొరకుదురు. వారి కాలము వచ్చుచుండుట ప్రభువు చూచుచున్నాడు. వారిని చూచి ఆయన నవ్వుచున్నాడు.”

వష్తి తన భర్తకు లోబడకుండుటలో రైటేనా? కాబోలు. ఆ సమాజంలో పురుషులతో సామాజికంగా స్త్రీలు కలిసిపోవడం అసమంజసం గనుక (1:9ని గమనించు), వష్తి కొరకు పంపబడినప్పుడు రాజు త్రాగి మత్తుడైయున్నందున (1:10), అతని విన్నపంలో

అమర్యాద చిక్కుబడియుంది. వస్త్రహీనంగా కనబడేలా ఆమె ఆజ్ఞాపింపబడినట్లు కొందరు పండితులు నమ్ముతారు. ముఖ్యమైన సంగతి వష్తి తప్పొ, రైటా అనేది కాదు, కాని ఆమెను తొలగించడం ఎస్తేరుకు రాణి అయ్యే అవకాశాన్ని ప్రసాదించింది, ఆ స్థితిలో ఆమె తన ప్రజలకు సహాయం చేయగలిగింది.

దైవభక్తిగల స్త్రీల అధికారము, ప్రభావాలు ఈ రచనలో క్రమబద్ధంగా ప్రదర్శింప బడ్డాయి!

ఏ జనుల ద్వారా మెస్సీయా రావలసియుండెనో ఆ ప్రజలను దేవుడు కాపాడుతునే ఉన్నాడు.

---

## "ఈ సమయమును బట్టియే" (ఎస్తేరు 4:13-17)

ఎస్తేరు గ్రంథంలో దేవుని పేరు కన్పించదు. అయినా మరి ఏ యితర గ్రంథంలోను దేవుని చెయ్యి యింత తేటగా కన్పించదు. దేవుని కరుణాహస్తపు కార్యానికి యిది రమ్యమైన ఉదాహరణయైయుంది.

"Providence" అనే పదం *provideo* (*pro* అంటే "ముందు"; *video* అంటే "చూచుట") అనేది లాటిన్‌నుండి వచ్చింది. *The New Dictionary of Theology* దీన్ని యిలా నిర్వచిస్తుంది, "విశ్వమంతా ఎందు నిమిత్తం చేయబడిందో ఆ మహిమ ఉద్దేశాలు మంచిని చేకూర్చడానికి దేవుని సర్వాధిపత్యం యొక్క ఉపకారపు కార్యములు నడిపింపబడి వరుసగా పెట్టబడతాయి."

ఈ గ్రంథం మనకు ప్రత్యేకంగా వర్తిస్తుంది. ఎందుకంటే మన సొంత జీవితాల్లోనే ఆయన చేస్తున్నట్టు దేవుడు దృశ్యం వెనుకనుండి పని చేస్తాడు. ఆయన పని చేస్తున్నట్టు అది తేటపరుస్తుంది!

మన లేఖన భాగంలో, తన సొంత జీవితంలోనే దేవుని కరుణాహస్తపు కార్యమును ఆలోచించుమని మొర్దెకై ఎస్తేరుకు పిలుపునిచ్చాడు: "ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుము" (4:14).

I. దీర్ఘమైన నిర్ణయాలు చేసిన కాలము (1, 2).
  A. వష్తిని తన స్థానంనుండి తొలిగించే నిర్ణయం (1).
    1. అహష్వేరోషు (Xerxes) పరిచయం.
    2. రాజు యొక్క విందు, వష్తి రా నిరాకరించుట.
    3. రాజు నిర్ణయము, శాసనము.
  B. మరొక రాణిని తెచ్చుకునే నిర్ణయం (2).
    1. (క్రీ.పూ. 480–479? గ్రీకులచే ఓడింపబడిన తరువాత) రాజు ఒంటరిగా ఉండిపోవడం. అందాల పోటీని ప్రతిపాదించడం.
    2. మొర్దెకై, ఎస్తేరుల పరిచయం.
    3. ఎస్తేరు ఏరి ఎత్తికొనబడడం. ఆమె యూదురాలు అనే సంగతి

తెలియబడకుండడం.

4. ఒక ప్రక్క గమనిక: రాజు హత్యా ప్రయత్నాన్ని మొర్దెకై పాడుచేయడం.

II. దీర్ఘంగా నిలిచియున్న శత్రుత్వపు కాలము (3).

A. హామాను యొక్క శత్రుత్వము.

1. హామాను పరిచయం చేయబడడం. (సమూయేలుచే చంపబడిన అమాలేకీయ రాజైన అగగు సంతతివాడైన “అగగీయుడు.”)

2. పారసీకుల మారణహోమాన్ని హామాను ప్రారంభించ తీర్మానించాడు. యూదులను తుడిచివేసే దినాన్ని నిర్ణయించడానికి అతడు చీట్లువేసి నిర్ణయించాడు.

B. హామాను యొక్క చాకచక్యము: యూదుల శాసనం సంతకం చేయించడానికి హామాను రాజుకు లంచం యిస్తాడు. పదివేల తులముల వెండి 375 టన్నులౌతుంది!

III. జీవితాలను భయభ్రాంతులు చేసే కోర్కెల సమయం (4).

A. దేశవ్యాప్తంగా యూదుల విలాపము.

B. తన ప్రజల పక్షంగా రాజు యొద్ద మనవి చేయుమని మొర్దెకై ఎస్తేరుకు పిలుపునివ్వడం. ఇట్టి కార్యంలోని అపాయాన్ని ఆమె అతనికి గుర్తు చేయడం. ఆమె ఎందుకు అలా చేయాలో అతడు వాదించడం (4:13–17). “నేను నశించిన నశించెదను” అంటూ ఎస్తేరు రాజు సముఖానికి వెళ్ల సిద్ధపడడం (4:16).

C. మూడు దినముల ఉపవాసము (మరియు ప్రార్థన?).

IV. ప్రాణాన్ని భద్రపరచే కార్యము యొక్క సమయం (5:1–9:16).

A. రాజు ఎస్తేరును అంగీకరించుట, గనుక ఆమె చనిపోలేదు. మొదటి విందు జరిగింది. రెండవ విందుకు ఆహ్వానం.

B. 75 అడుగుల ఉరి కొయ్యను హామాను మొర్దెకై కొరకు నిర్మించడం.

C. రాజుకు చేసిన మొర్దెకై సేవను బట్టి అతడు ఘనపరచబడడం.

D. రెండవ విందులో, హామాను పన్నాగం బయలుపరచబడింది. తాను స్వయంగా సిద్ధం చేయించిన మ్రానుమీద అతడు ఉరితీయబడుట.

E. సంహరించడానికి చేయబడిన అసలు శాసనం రద్దు చేయబడకుండుట. దానికి వ్యతిరేకమైన శాసనం వ్రాయబడింది యూదులు తమ్మును కాపాడుకొనడానికి బదులు చర్యకు అనుమతి.

F. సంహరింపబడడానికి నియమింపబడిన దినాన, రాజు యొక్క సైన్య సహాయంతో యూదులు గొప్ప విజయం సాధించడం.

V. దీర్ఘకాలం కొనసాగిన మహోత్సవ సమయం (9:17–10:3).

A. పూరీము పండుగ స్థాపింపబడింది ("Pur" అనేదానికి "Purim" బహువచనం).

B. మొర్దెకై హెచ్చింపబడ్డాడు.

ముగింపు

ఈ పాఠంలో చాల పాఠాలున్నాయి: ఒక వ్యక్తి యొక్క ప్రాముఖ్యత, పగలు ఉంచుకొనడంలో అపాయం. మహా గొప్ప పాఠం ఏమంటే, మనం దేవునికి అనుకూలంగా దొరికితే, ఆయన మన జీవితాల్లో పని చేస్తాడు!

అందరు ఆలోచించవలసిన ప్రశ్న యిక్కడ ఒకటుంది: ఈ సమయంలో దేవుడు మనలను ఈ స్థితిలో ఎందుకు ఉంచాడు? “ఈలాటి సమయం కొరకే” మనం యిక్కడ ఉన్నామేమో!